
ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాల్లో
విజ్ఞాన్ పత్రికకు
విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293


VIGNAN PATRIKA
APTEL/2024/89102
# విజ్ఞాన్ పత్రిక
తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)


సంపుటి : 02 సంచిక : 51 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి శుక్రవారం 20 మార్చి 2026 పేజీలు : 04 వెల : 02











## సంస్కృతికి సాంకేతికత జోడించి అభివృద్ధి

- సంస్కృతికి సాంకేతికత జోడించి అభివృద్ధి
- పరాభవ నామ సంవత్సరంలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- సంస్కృతి, సాంప్రదాయాలకు సైన్స్ జోడింపు
- సంక్షేమం, అభివృద్దే ధ్యేయం
- ఉగాది కానుకగా ఉద్యోగాల జాతర
- పోలవరం, అమరావతిపై స్పష్టమైన హామీ
- కుటుంబ వ్యవస్థ పరిరక్షణకు కొత్త విధానాలు
- 2047 నాటికి తెలుగుజాతి నంబర్ వన్
- రాష్ట్ర ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను
- పరాభవ నామసంవత్సరం ప్రజలందరికీ మంచి చేయాలని ఆకాంక్షిస్తున్నాను
- ఉగాది పచ్చడి మన జీవితాన్ని ప్రతిబింబిస్తుంది. పులుపు, తీపి, వగరు, చేదు, కారం లాంటి రుచులు ఉంటాయి
- జీవితంలో కష్టసుఖాలు, ఆనంద దుఃఖాల లాగే ఈ రుచులన్నీ కలగలిసి ఉంటాయి.
- ఈ ఏడాది అంతా మంచే జరగాలని అందరం కోరుకుంటున్నాం
- తెలుగు వారి సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ ఉగాదిని అధికారికంగా నిర్వహించుకుంటున్నాం
- ప్రతీ ఒక్కరం వేడుకగా ఉగాది నిర్వహించుకుని పంచాంగ శ్రవణం చేస్తాం
- నీటిని పరిరక్షించేలా నీటి భద్రత అనే విధానాన్ని తీసుకువచ్చాం. తాగడానికి, సాగుకు, పరిశ్రమలకు, పర్యావరణం కోసం నీరు కావాలి అందుకే దానిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి నీటి భద్రతను సాధిస్తున్నాం.

## కొత్త తెలుగు సంవత్సరంలో తొలి రోజున పేదల సంక్షేమం దస్త్రంపై తొలి సంతకం

- రూ.55.63 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదల దస్త్రంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతకం
- 6,787 మంది పేదలకు కలగనున్న లబ్ధి
- 21 నెలల్లో సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు రూ.1,241 కోట్ల సాయం
- సీఎంకు టీటీడీ, దుర్గగుడి అర్చకుల ఆశీర్వచనం

అమరావతి, మార్చి 18 :- తెలుగు నూతన సంవత్సరం తొలి రోజన పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేశారు. గురువారం ఉగాది పర్వదినాన ముఖ్యమంత్రి సహాయ నిధి దస్త్రంపై తొలి సంతకం చేశారు. 6,787 మందికి లబ్ధి కలిగేలా రూ.55.63 కోట్ల ఆర్థిక సాయం విడుదలకు సీఎం ఆమోదం తెలుపుతూ సంతకం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ సాయం ఎంతో ఉపశమనం కలిగించనుంది. ప్రభుత్వం ఏర్పడిన 21 నెలల కాలంలో ఫైనాన్షియల్ అసిస్టెన్స్, వైద్య సహాయం, ఎల్ఓసిల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం రూ.1,241 కోట్లకు పైగా ప్రభుత్వం నేరుగా ఆర్థిక సాయం అందించింది.





## ఇంధన కేంద్రాలే టార్గెట్

- గల్ఫ్‌లో ముమ్మరంగా ఇరాన్ ప్రతీకార దాడులు
- క్షిపణి దాడిలో దెబ్బతిన్న ఖతార్ గ్యాస్ క్షేత్రం
- దాడులు ఆపండి : ఇరాన్‌కు 12 దేశాల విన్నపం
- దాడులతో గల్ఫ్ విలవిల
- ఆ దాడి గురించి మాకేమీ తెలియదు
- అమెరికా సౌత్ పార్స్‌పై ఇక ఇజ్రాయిల్ దాడి చేయదు : ట్రంప్
- సౌత్ పార్స్‌పై ఇజ్రాయిల్ దాడితో భారత్‌కు గడ్డు కాలమే
- మధ్యప్రాచ్యానికి వేలాది అమెరికా దళాలు
- యుద్ధానికి 200 బిలియన్ డాలర్లు ఇవ్వండి
- అమెరికా కాంగ్రెస్‌ను కోరిన పెంటగాన్
- ప్రపంచ నేతలకు మోడీ ఫోన్
- ఇరాన్‌పై కొనసాగుతున్న దాడులు

## ధర్మదామ్ నుంచి మూడోసారి

- కేరళ సీఎం పినరయి విజయన్ నామినేషన్ దాఖలు
- పదేండ్లు ముఖ్యమంత్రిగా ఉన్నా రూ. కోటి ఆస్తులే...అప్పులు లేవని వెల్లడి
- పదేండ్లు సీఎంగా ఉన్నా స్థిర, చరాస్తులు సుమారు రూ. కోటి రూపాయలే





## రైతును రాజును చేస్తాం

- 22 నుంచి రైతు భరోసా
- త్వరలో సాదాబైనామాలపై నిర్ణయం
- ఉగాది వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- పంచాంగాన్ని ఆవిష్కరించిన సీఎం
- దక్షిణాది ముఖ్యమంత్రులు తస్మాస్ జాగ్రత్త
- ప్రముఖ పంచాంగకర్త బాచంపల్లి సంతోశ్ కుమార్
- ఈ లక్ష్య సాధన కోసం మా పాలన కొనసాగుతుంది
- 22న రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని వెల్లడి
- డ్రగ్స్‌పై యుద్ధంలో ముందుండాలి..

రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజును చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 22న రైతుభరోసా నిధులను విడుదల చేయబోతున్నామని ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక, దేవాదాయ, ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## నేడే కొత్త పద్దు

- అసెంబ్లీలో 2026-27 బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం
- 3.35 లక్షల కోట్లకు పైగా పద్దు ఉండే చాన్స్
- ప్రస్తుత బడ్జెట్ కంటే 10 శాతం పెరుగుదల!
- కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం
- ఉద్యోగుల హెల్త్ స్కీమ్‌కు నిధులు..

రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీ ముందు ఉంచనుంది.



## రాజ్యసభ సభ్యుల్లో 31 మంది బిలియనీర్లు

- వారిలో 9 మంది తెలుగు రాష్ట్రాల ఎంపీలే
- అందులో నలుగురు టాప్ 10 జాబితాలో
- రూ.5,300 కోట్లతో బండి పార్థసారథి ఫస్ట్
- మూడో స్థానంలో వైసీపీ అయోధ్యరామిరెడ్డి
- ఏడీఆర్ నివేదిక వెల్లడి

రాజ్యసభ ఎంపీల్లో 31 మంది బిలియనీర్లు ఉండగా వారిలో తెలుగు రాష్ట్రాల ఎంపీలే 9మంది ఉన్నారు. వారిలో నలుగురు తెలంగాణకు, ఐదుగురు ఏపీకి చెందినవారు. అత్యధిక ఆస్తులున్న ఎంపీల్లో బండి పార్థసారథి (బీఆర్ఎస్) రూ.5,300 కోట్లతో ప్రథమ స్థానంలో నిలిచారు.



## కొత్త తెలుగు సంవత్సరంలో తొలి రోజున పేదల సంక్షేమం దస్త్రంపై తొలి సంతకం

దీని ద్వారా 1,36,240 మంది పేదలకు లబ్ధి చేకూరింది. 2024లో 15,206 మందికి రూ.184 కోట్లు, 2025లో 1,03,568 మందికి రూ.889 కోట్లు, 2026లో ఇప్పటి వరకు 17,466 మందికి రూ.169 కోట్లతో 1,36,240 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం సాయం చేసింది. ఇప్పుడు తెలుగు సంవత్సరాదిన అదే ఒరవడిని కొనసాగిస్తూ... మరో 6,787 మందికి ప్రయోజనం చేకూర్చే రూ.55.63 కోట్ల విడుదల చేస్తూ ఫైల్ ముఖ్యమంత్రి సంతకం చేశారు. ఆర్థిక సవాళు ఉన్నప్పటికీ, పేదల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు వారి వైద్యపరమైన అవసరాల నిమిత్తం నిధులకు లోటు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వైద్యం చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు పడుతోన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధితో ఆర్థిక ఇబ్బందులు తొలుగుతున్నాయి. అంతముందు క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉగాది సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు టీటీడీ, దుర్గగుడి అర్చకులు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, దుర్గగుడి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుల్లో 31 మంది బిలియనీరు

రెండో స్థానంలో ఆప్ ఎంపీ రాజేందర్ గుప్తా (రూ.5,053 కోట్లు), మూడో స్థానంలో వైసీపీ ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి (రూ.2,577 కోట్లు) ఉన్నారు. టాప్ 10 బిలియనీర్లలో తెలుగు రాష్ట్రాల నుంచి బండి పార్థసారథితో పాటు అయోధ్య రామిరెడ్డి, అభిషేక్ మను సింఘ్వీ, మేడా రఘునాథ్ రెడ్డి ఉన్నారు. 31 మంది బిలియనీర్లలో బీజేపీ (6), కాంగ్రెస్ (5), వైసీపీ (4), బీఆర్ఎస్ (2), టీడీపీకి చెందిన ఒకరు ఉన్నారు. ఈ మేరకు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) గురువారం ఓ నివేదిక విడుదల చేసింది. ఏడీఆర్.. 233 మందికి గాను 229 మంది రాజ్యసభ సభ్యుల అఫిడవిట్లను విశ్లేషించి ఈ నివేదికను రూపొందించింది. రాజ్యసభ ఎంపీల సగటు ఆస్తి రూ.120.69 కోట్లు అని నివేదిక పేర్కొంది. రాజ్యసభ ఎంపీల మొత్తం ఆస్తులు రూ.27,638 కోట్లు కాగా, రాష్ట్రాలవారీగా తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఏడుగురు ఎంపీలు అత్యధికంగా మొత్తం రూ.8,130 కోట్ల ఆస్తులు కలిగి ఉన్నారు. పంజాబ్ రెండో స్థానంలో ఉండగా, ఏపీ మూడో స్థానంలో ఉంది. పార్టీల వారీగా అత్యధికంగా ఆప్‌కు చెందిన 10 మంది ఎంపీలు మొత్తం రూ.5,740 కోట్లు, బీఆర్ఎ?సకు చెందిన ముగ్గురు ఎంపీలు రూ.5,524 కోట్లు, వైసీపీకి చెందిన ఏడుగురు ఎంపీలు మొత్తం రూ.3,658 కోట్లు ఆస్తులు కలిగి ఉన్నారు. పార్టీలవారీగా ఎంపీల సగటు ఆస్తుల్లో ఆప్ (రూ.574.09 కోట్లు) ముందుంది. రెండో స్థానంలో ఏడుగురు వైసీపీ ఎంపీలు రూ.522.63 కోట్ల సగటు ఆస్తులు కలిగి ఉన్నారు. ఇటీవల తెలంగాణ నుంచి రాజ్యసభకు ఎన్నికైన సింఘ్వీకి రూ.2,558 కోట్లు, వేం నరేందర్ రెడ్డి రూ.41కోట్ల ఆస్తులు న్నాయి. మరోవైపు, ఆప్ ఎంపీ సంత్ బల్బీర్ సింగ్ రూ.3 లక్షలతో అతి తక్కువ ఆస్తులు ఉన్న ఎంపీగా నిలిచారు. అతి తక్కువ ఆస్తులు ఉన్న 10 మంది ఎంపీల్లో ఇద్దరు సీపీఎం నేతలు ఉండడం గమనార్హం. కాగా, రాజ్యసభ ఎంపీల్లో 73 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. సీరియస్ క్రిమినల్ కేసులున్న వారు 36 మంది. తెలంగాణలో ఐదుగురిపై, ఏపీలో ముగ్గురిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి.

## ధర్మదామ్ నుంచి మూడోసారి

ధర్మదామ్ అసెంబ్లీ స్థానం నుంచి కేరళ సీఎం, సీపీఐ(ఎం) సీనియర్ నేత పినరయి విజయన్ మూడోసారి బరిలోకి దిగనున్నారు. ఆయన గతంలో కుథుపారంబ స్థానం నుంచి మూడుసార్లు, తలిపారంబ స్థానం నుంచి ఒకసారి పోటీ చేశారు. ధర్మదామ్ అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా వీపీ అబ్దుల్ రశీద్, బీజేపీ అభ్యర్థిగా కే రంజిత్ బరిలోకి దిగారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వీపీ అబ్దుల్ రశీద్ వ్యవహరిస్తున్నారు.

**పదేండ్లు సీఎంగా ఉన్నా స్థిర, చరాస్తులు సుమారు రూ. కోటి రూపాయలే**

కేరళ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) సీనియర్ నేత పినరయి విజయన్ తనకు రూ. కోటికిపైగా విలువ చేసే స్థిర, చరాస్తులు ఉన్నాయని ప్రకటించారు. ఆయన గురువారం ధర్మదామ్ అసెంబ్లీ స్థానంలో సమర్పించిన నామినేషన్ పేపర్లలో ఈ వివరాలను వెల్లడించారు. తనకు రూ.45 లక్షలకుపైగా విలువ చేసే చరాస్తులు ఉన్నాయని తెలిపారు. ఇందులో 80 గ్రాముల బంగారం, బ్యాంకు డిపాజిట్లు, కంపెనీల షేర్లు ఉన్నాయని తెలిపారు. ఇక రూ.56 లక్షల విలువైన స్థిరాస్థులు ఉన్నాయని విజయన్ చెప్పారు. ఇందులో ఒక ఇంటితో పాటు పథిరియాద్ అంసోమ్ గ్రామంలో 78 సెంట్ల వ్యవసాయ భూమి ఉందన్నారు. తనకు, తన భార్యకు ఎలాంటి అప్పులూ లేవని ఆయన స్పష్టం చేశారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో తనకు రూ.5.33 లక్షల ఆదాయం, తన భార్యకు రూ.5.77 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. 2016 నుంచి ఇప్పటివరకు, పదేండ్ల పాటు కేరళ సీఎంగా వ్యవహరించిన పినరయి విజయన్‌కు కేవలం రూ. కోటి ఆస్తులే ఉండటం గమనార్హం.

# సంస్కృతికి సాంకేతికత జోడించి అభివృద్ధి

2047కి ప్రపంచంలోనే తెలుగు జాతి నంబర్ వన్‌గా ఉండేలా ఈ ఉగాదికి సంకల్పం తీసుకుందామని సీఎం చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. సంకల్పాన్ని నెరవేర్చేందుకు అంకితభావంతో పనిచేద్దామన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో మంత్రులు కందుల దుర్గేష్, ఆనం రామనారాయణరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం పాల్గొన్నారు. అవధాని మాడుగుల నాగఫణిశర్మ ఉగాది పంచాంగ శ్రవణం చేశారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమన్న చంద్రబాబు విలువలకు కట్టుబడి పనిచేద్దామన్నారు. పెద్ద కుటుంబం సుఖసంతోషాలకు నాందన్న సీఎం చిన్న కుటుంబం సమస్యలకు నెలవుగా మారిందన్నారు. గోదావరి పుష్కరాల కన్నా పోలవరాన్ని పూర్తి చేస్తామని తర్వాత నదుల అనుసంధానాన్ని చేపడతామన్నారు. అమరావతిని అద్భుతమైన రాజధానిగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిర్దేసిత సమయంలో ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. అనంతరం ఉగాది పురస్కారాలకు ఎంపికైన వారికి అవార్డులను అందజేశారు. ఉమ్మడి కుటుంబాలు ఉండేలా చర్యలు: రాష్ట్రంలోని ప్రతీ వ్యక్తికి ఆర్థిక, సామాజిక, ఆరోగ్య భద్రత అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. కొందరు స్వార్థంతో తల్లికి, చెల్లెలికి ఆస్తులు ఇవ్వని వ్యక్తులు కూడా ఉంటారని ఎద్దేవా చేశారు. అందుకే మళ్లీ ఉమ్మడి కుటుంబాలు ఉండేలా చర్యలు చేపట్టాలని ఆలోచన చేస్తున్నట్లు వివరించారు. 5 కోట్ల మంది తెలుగు ప్రజలందరి జీవన ప్రమాణాలు మెరుగు పర్చటం కోసమే తాను పనిచేస్తున్నట్లు స్పష్టం చేశారు. గత పాలకులు పోలవరం నిర్వాసితులకు పైసా కూడా పరిహారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని ప్రాంతాలు సస్యశ్యామలం కావాలంటే పోలవరం పూర్తి కావాలన్నారు. 30,607 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. పరాభవ నామ సంవత్సరంలో తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటిచెప్పేలా సంకల్పం చేద్దామని పిలుపునిచ్చారు. దేవతల రాజధాని అమరావతి తరహాలో ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధి చెందాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని స్పష్టం చేశారు. 2024కు ముందు ఐదేళ్లు ఎవరూ సంతోషంగా పండుగలు కూడా జరుపుకునే పరిస్థితి లేదని విమర్శించారు. ఒక వ్యక్తి కారణంగా ఎక్కడ చూసినా భయం, విధ్వంసం, దారుణాలు జరిగాయని మండిపడ్డారు. సంపద కొందరికే పరిమితం కాకుండా అందరూ బాగుండాలనే ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. మన పండుగలు, ఆచారాల్లోనే సైన్సు ఉందని, వాస్తు శాస్త్రాలు, సూర్య నమస్కారం లాంటి ఆచారాలు ఇలాంటివే అని వివరించారు. విదేశాల్లో తెలుగు సంస్కృతీ సంప్రదాయాల అంబాసిడర్లుగా ప్రవాసాంధ్రులు మారారని తెలిపారు.

**మే 15 తేదీన సాగుకు నీరు విడుదల:** విలువలు పతనమైన రోజు జీవితాలు భ్రష్టు పడతాయని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఐటీ జీవనోపాధి కల్పిస్తే, సంస్కృతి సంప్రదాయాలు విలువలు పెంపొందిస్తాయని స్పష్టం చేశారు. ఈ ఏడాది 38 మందికి కళారత్న అవార్డులు, 122 మంది ఉగాది పురస్కారాలకు ఎంపికయిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు సంస్కృతి వినూత్నం, పండుగలు విభిన్నం, ప్రకృతిని ఆరాధన, ఆరోగ్యకరమైన జీవన విధానానికి ఇవి ప్రతీకలు అని వివరించారు. ప్రస్తుతం 65 శాతం మేర నీటి నిల్వలు మన రిజర్వాయర్లలో ఉన్నాయన్నారు. మే 15 తేదీనే సాగుకు నీరు విడుదల చేస్తామని నారు మళ్లు వేసుకోవాలని ముందే చెప్పిన ప్రభుత్వం తమదని స్పష్టం చేశారు. కాగిత రహిత పాలనలో భాగంగా సెల్ ఫోన్ ద్వారా రాష్ట్రాన్ని పాలించేలా సాంకేతికతను అందిపుచ్చుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఈ ఏడాది ఏ విధంగా సిద్ధం కావాలో అందుకనుగుణంగా సన్నద్ధమై ముందుకు సాగేలా కార్యాచరణ రూపొందించామని వివరించారు. పరాభావ నామ సంవత్సరం అన్ని విధాల బాగుండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు కలయిక అయిన ఉగాది పచ్చడి జీవితాలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. షడ్రుచులు మాదిరే జీవితంలో కష్టసుఖాలను ఎదుర్కోవాలన్నారు. ముఖ్యమంత్రిగా మూడుసార్లు ముచ్చటగా గోదావరి, కృష్ణా పుష్కరాలు నిర్వహించే అవకాశం తనకు లభించిందని చెప్పారు. నీటి భద్రత, ప్రకృతి పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని స్పష్టం చేశారు. మార్చి నాటికి అన్ని జలాశయాలు కలకళలాడేలా నీటి భద్రతకు ప్రాధాన్యం ఇచ్చామని వివరించారు.

## రైతును రాజును చేస్తాం

ఈ సందర్భంగా శ్రీ పరాభవ నామ ఉగాది పంచాంగాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. బాచంపల్లి సంతోష్‌కుమార్ పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ ఈ తెలుగు నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరమని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "రైతులు బాగున్నప్పుడే రాష్ట్రం సుఖశాంతులతో ఉంటుంది. తెలంగాణలో 70 శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలే ఉన్నాయి. అందుకే రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం. ఇప్పటి వరకు తమ సర్కార్ రైతుభరోసా కోసం రూ.18 వేల కోట్లు ఖర్చు చేసింది. రైతులకు సబ్సిడీ ఎరువులు, పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్, ఉచిత విద్యుత్, రైతు బీమా లాంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. రైతుల విషయంలో అతి తక్కువ రుణభారం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ఇటీవల కేంద్రం ప్రకటించడం మనకు గర్వకారణమన్నారు. ధరణి భూతాన్ని తరిమేసి భూ భారతితో భూసమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. గత సర్కార్ హయాం నుంచి పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాలపై తమ ప్రభుత్వం త్వరలో విధానపరమైన నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రభుత్వం ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుందనీ, అవి రాకుండా ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్టు సీఎం తెలిపారు. అనంతరం ఉగాది పంచాంగ శ్రవణంలో పాల్గొన్న వివిధ ప్రాంతాలకు చెందిన అర్చకులను సీఎం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మెన్లు, అధికారులు పాల్గొన్నారు.

**దక్షిణాది ముఖ్యమంత్రులు తస్మాస్ జాగ్రత్త: ప్రముఖ పంచాంగకర్త బాచంపల్లి సంతోశ కుమార్**

పరాభవ నామ సంవత్సరం పేరు వినగానే భయపడాల్సిన పని లేదనీ, అధర్మాత్ములకు పరాభవం, ధర్మాత్ములకు ప్రాభవమే పరాభవ నామసంవత్సరం అని ప్రముఖ పంచాంగకర్త బాచంపల్లి సంతోశ్ కుమార్ అన్నారు. ఈ పరాభవనామ సంవత్సరంలో ఆధిపత్యం కోసం పోరాటాలు జరుగుతాయనీ, పరిపాలనలో రాజుకు మంత్రులకు మధ్య పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఆధిపత్యాన్ని కోరుకునే వారు ఎక్కువవుతారనీ, అయితే ధర్మంగా ఉన్నవారు మాత్రమే విజయం సాధిస్తారని చెప్పారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవడంతో నదులు పుష్కలంగా ప్రవహించడం ద్వారా రాష్ట్రం పాడి పంటలతో పచ్చగా ఉంటుందన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు జాగ్రత్తగా ఉండాలన్నారు. నొసట చిరునవ్వులు చిందించినా లోపల మరో రకంగా ఉంటుందని అందువల్ల పాలకులు నిత్యం సయోధ్యతో ఉండాలని సూచించారు. అతిగా మాట్లాడకుండా, మౌనం వహించడం మంచిదని సూచించారు. తక్కువ మాట్లాడి ఎక్కువ పని చేసే నాయకులకు అందరూ పట్టం కడతారని చెప్పారు. హైదరాబాద్‌లో ఈ ఏడాది గతేడాది కంటే రియల్ ఎస్టేట్ రంగం మెరుగుపడబోతోందని చెప్పారు. ఆర్థిక వ్యవహారంలో జాగ్రత్త పడాల్సి ఉంటుందన్నారు. ఈ ఏడాది ఆర్థిక శాఖను చూసే వారికి చిక్కులు తప్పవని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాలతో నీటి పంపకాల వ్యవహారాల్లో జాగ్రత్తగా అడుగులు వేయాల్సి వస్తుందన్నారు. ఈ ఏడాది వార్తలు క్రియేట్ చేయాల్సిన అవసరం లేదనీ, మీడియాకు పుష్కలంగా వార్తలు లభిస్తాయన్నారు.

## అస్సాం.. ఎవరి పక్షం.. హ్యాట్రిక్ కొట్టాలని బీజేపీ ఆరాటం

**పూర్వ వైభవం కోసం కాంగ్రెస్ కలలు**

**కీలకంగా మారనున్న చిన్న పార్టీలు**



దిస్పూర్, మార్చి 19: ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో ఈశాన్య రాష్ట్రమైన అస్సాంలో రాజకీయ సందడి ప్రారంభమైంది. 126 సీట్లున్న అస్సాం అసెంబ్లీకి ఏప్రిల్ 9న ఒకే విడతలో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలో వరుసగా మూడోసారి అధికారం లోకి రావాలని బీజేపీ ఆరాటపడుతున్నది. హిందూ కార్డు తమకు అధికారం కట్టబెడుతుందని ఆ పార్టీ భావిస్తున్నది. ఇక గౌరవ్ గొగొయ్ నేతృత్వంలో కాంగ్రెస్ ఎలాగైనా అధికారంలోకి రావాలని కృతనిశ్చయంతో ఉంది. ఏఐయూడీఎఫ్, రజ్జొర్ దళ్, అస్సాం జాతీయ పరిషత్, అస్సాం గణ పరిషత్ లాంటి ప్రాంతీయ, మైనారిటీ పార్టీలు కూడా ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించనున్నాయి. 2021 ఎన్నికల్లో అధికార బీజేపీ 60 సీట్లు, కాంగ్రెస్ 29, ఏఐయూడీఎఫ్ 16, ఏజీపీ 9 సీట్లు గెల్చుకున్నాయి. మొత్తం ఎన్డీఏ కూటమి 75 సీట్లు గెల్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో అస్సాం గణపరిషత్, బోడోలాండ్ ఫ్రంట్ ఉండగా, కాంగ్రెస్ పక్షాన అస్సాం జాతీయ పరిషత్ (ఏజేపీ), కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎం), ఆల్ పార్టీ హిల్ లీడర్స్ కాన్ఫరెన్స్ (ఏపీహెచ్ఎల్‌సీ) లాంటి ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి.

## హోర్ముజ్ జలసంధిలో 22 భారత నౌకలు..!

**-ఇండియా తెచ్చేందుకు రంగంలోకి నేవీ**

ప్రస్తుతం ఇరాన్ యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి వద్ద అనేక దేశాలకు చెందిన నౌకలు చిక్కుకున్న సంగతి తెలిసిందే. అందులో ఇండియాకు చమురు తీసుకొచ్చే 22 నౌకలు ఉన్నాయి. వీటిలో కొన్ని ఇండియావి, ఇంకొన్ని విదేశాలకు చెందినవి. కానీ, అన్నింటి గమ్యం ఇండియానే. ఇటీవల రెండు నౌకలు ఇండియా చేరుకోగా, మిగిలిన 22 నౌకల్ని కూడా ఇండియా తీసుకొచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇందుకోసం అవసరమైతే నేవీని కూడా వాడాలని నిర్ణయించింది. ఇప్పట్లో యుద్ధం ఆగే సూచనలు కనిపించకపోవడంతో నేరుగా ఇండియన్ నేవీయే రంగంలోకి దిగబోతుంది. భారత చమురు అవసరాలు తీరాలంటే హోర్ముజ్ జలసంధి వద్ద చిక్కుకున్న నౌకలు ఇండియాకు తిరిగి రావడం చాలా కీలకం. యుద్ధ సంక్షోభం కారణంగా ఆ నౌకల ప్రయాణం కష్టతరంగా మారింది. ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో ఆ నౌకల లొకేషన్‌లను ఇండియా గుర్తించింది. 22 నౌకల్లో 20 నౌకలు చమురు సరఫరాకు సంబంధించినవే. ఇవన్నీ కార్గో షిప్స్. వీటిలో భారీ స్థాయిలో చమురు నిల్వలున్నాయి. ఈ నౌకలన్నింటిలో కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎల్ఎన్‌జీ, 3.21 లక్షల టన్నుల ఎల్పీజీ, 16.76 లక్షల క్రూడాయిల్ నిల్వలున్నాయి. ఇప్పుడు కేంద్రం వీటిని గుర్తించింది. ఆ తర్వాత ఈ నౌకల తరలింపు ఉంటుంది. వీటికి రక్షణ కూడా అవసరం. ఈ మొత్తం ఆపరేషన్‌కు అనేక వ్యవస్థలు కలిసి పని చేయాలి.

## ఐఐటీ ఢిల్లీకి రూ.75 కోట్లు విరాళం

**ఏఐ పరిశోధనకు మద్దతుగా పూర్వ విద్యార్థి అందజేత**

న్యూఢిల్లీ, మార్చి 19 : కృత్రిమ మేథస్సు(ఏఐ) పరిశోధనకు మద్దతుగా తాను చదువుకున్న మాతృసంస్థకు ఐఐటీ ఢిల్లీ పూర్వ విద్యార్థి భారీ విరాళాన్ని అందించారు. ఏఐ టెక్నాలజీ రంగంలో ఐఐటీ-ఢిల్లీ చేస్తున్న అత్యాధునిక పరిశోధనకు మద్దతుగా పూర్వ విద్యార్థి, యార్డి సిస్టమ్స్ బోర్డు చైర్మన్, వ్యవస్థాపకుడు అనంత్ యార్డి నుంచి రూ.75 కోట్లు విరాళంగా అందుకున్నామని వర్సిటీ అధికారులు గురువారం తెలిపారు. 'జీవితంలో అనేక సవాళ్లను ఎదుర్కొనడానికి, అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సిద్ధం చేసినందుకు, విద్యా పునాది అందించినందుకు ఐఐటీ-ఢిల్లీకి నేను చాలా కృతజ్ఞుడను' అని యార్డీ తాజాగా స్పందించారు. 1968 బ్యాచ్ పూర్వ విద్యార్థి యార్డి(79) , గతంలోనూ తన మాతృ సంస్థకు రూ.75 కోట్ల విరాళాన్ని ప్రకటించారు. దీంట్లో గణనీయమైన భాగాన్ని ఐఐటీ-ఢిల్లీ 'యార్డి స్కూల్ ఆఫ్ ఏఐ' కోసం కేటాయించారు. మరికొంత మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, విస్తరణకు ఖర్చు చేశారు. యార్డి స్కూల్ ఆఫ్ ఏఐ.. కృత్రిమ మేథస్సు, మెషిన్ లెర్నింగ్, డాటా సైన్స్‌లో విద్య, పరిశోధనలను అభివృద్ధి చేయడానికి అంకితమైంది.

## హోర్ముజ్ జలసంధిలో 22 భారత నౌకలు..!

**-ఇండియా తెచ్చేందుకు రంగంలోకి నేవీ**

ప్రస్తుతం ఇరాన్ యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి వద్ద అనేక దేశాలకు చెందిన నౌకలు చిక్కుకున్న సంగతి తెలిసిందే. అందులో ఇండియాకు చమురు తీసుకొచ్చే 22 నౌకలు ఉన్నాయి. వీటిలో కొన్ని ఇండియావి, ఇంకొన్ని విదేశాలకు చెందినవి. కానీ, అన్నింటి గమ్యం ఇండియానే. ఇటీవల రెండు నౌకలు ఇండియా చేరుకోగా, మిగిలిన 22 నౌకల్ని కూడా ఇండియా తీసుకొచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇందుకోసం అవసరమైతే నేవీని కూడా వాడాలని నిర్ణయించింది. ఇప్పట్లో యుద్ధం ఆగే సూచనలు కనిపించకపోవడంతో నేరుగా ఇండియన్ నేవీయే రంగంలోకి దిగబోతుంది. భారత చమురు అవసరాలు తీరాలంటే హోర్ముజ్ జలసంధి వద్ద చిక్కుకున్న నౌకలు ఇండియాకు తిరిగి రావడం చాలా కీలకం. యుద్ధ సంక్షోభం కారణంగా ఆ నౌకల ప్రయాణం కష్టతరంగా మారింది. ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో ఆ నౌకల లొకేషన్‌లను ఇండియా గుర్తించింది. 22 నౌకల్లో 20 నౌకలు చమురు సరఫరాకు సంబంధించినవే. ఇవన్నీ కార్గో షిప్స్. వీటిలో భారీ స్థాయిలో చమురు నిల్వలున్నాయి. ఈ నౌకలన్నింటిలో కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎల్ఎన్‌జీ, 3.21 లక్షల టన్నుల ఎల్పీజీ, 16.76 లక్షల క్రూడాయిల్ నిల్వలున్నాయి. ఇప్పుడు కేంద్రం వీటిని గుర్తించింది. ఆ తర్వాత ఈ నౌకల తరలింపు ఉంటుంది. వీటికి రక్షణ కూడా అవసరం. ఈ మొత్తం ఆపరేషన్‌కు అనేక వ్యవస్థలు కలిసి పని చేయాలి.

# ఇంధన కేంద్రాలే టార్గెట్

* అమెరికా సైనిక స్థావరంపై చక్కర్లు కొట్టిన డ్రోన్లు
* ప్రతీకార దాడులు ఆగలేదు : ఇరాన్

యుద్ధోన్మాదంతో తమ నేతలు, సైనికాధికారులతో పాటు సామాన్య ప్రజానీకాన్ని... చివరికి ఏ పాపం ఎరుగని చిన్నారులను పొట్టన పెట్టుకుంటున్న అమెరికా, ఇజ్రాయిల్ దేశాలపై ప్రతీకారేచ్ఛతో ఇరాన్ రగిలిపోతోంది. ఇరాన్– ఖతార్ మధ్య విస్తరించి, ప్రపంచంలోనే అతి పెద్ద సహజ వాయువు నిక్షేపంగా కొనసాగుతున్న సౌత్ పార్స్ గ్యాస్ క్షేత్రంపై ఇజ్రాయిల్ జరిపిన దాడితో మండిపడిన ఇరాన్ గురువారం అనేక గల్ఫ్ దేశాలలోని ఇంధన కేంద్రాలపై పెద్ద ఎత్తున క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో తీవ్ర భయాందోళనలకు గురైన ఖతార్, అజర్‌బైజాన్, బహ్రైన్, ఈజిప్ట్, జోర్డాన్, కువైట్, లెబనాన్, పాకిస్తాన్, సౌదీ అరేబియా, సిరియా, తుర్కియే, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) విదేశాంగ మంత్రులు రియాద్‌లో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. దాడులను వెంటనే నిలిపివేయాలని ఇరాన్‌ను కోరారు. హర్మూజ్ జలసంధిలో చమురు నౌకల ప్రయాణానికి వీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. లెబనాన్‌పై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను కూడా వారు ఖండించారు. లెబనాన్ భద్రత, సుస్థిరత, ప్రాదేశిక సమగ్రతకు మద్దతు తెలిపారు.

**దాడులతో గల్ఫ్ విలవిల**

గల్ఫ్ దేశాలలోని చమురు స్థావరాలు, అమెరికా ఆస్తులపై ఇరాన్ గురువారం దాడులు జరిపింది. ఖతార్‌లోని రాస్ లాఫన్ గ్యాస్ క్షేత్రంపై ఇరాన్ క్షిపణులు దాడి చేసి తీవ్రంగా నష్టపరిచాయి. ఆ ప్రదేశంలో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ప్రపంచంలోని అతి పెద్ద చమురు క్షేత్రాలలో ఇది ఒకటి. ప్రపంచ ఇంధన మార్కెట్లకు సహజ వాయువును సరఫరా చేయడంలో ఖతార్ కీలక పాత్ర పోషిస్తోంది. రాస్ లాఫన్‌పై జరిగిన దాడిని ఖతార్ ఎమిర్ షేక్ తమిమ్ బిన్ హమద్ అల్ థానీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్ తీవ్రంగా ఖండించారు. దాడి నేపథ్యంలో తమ దేశంలోని ఇరాన్ రాయబార కార్యాలయ సిబ్బందిలో కొందరిని ఖతార్ బహిష్కరించింది. కాగా యూఏఈలోని హబ్‌షాన్ గ్యాస్ కేంద్రం పైన, బాబ్ క్షేత్రం పైన కూడా ఇరాన్ దాడి చేసింది. రియాద్, తూర్పు రాష్ట్రాలపై ఇరాన్ ప్రయోగించిన ఎనిమిది డ్రోన్లను అడ్డుకొని ధ్వంసం చేశామని సౌదీ అరేబియా తెలిపింది. దక్షిణ ఇరాక్‌లో కువైట్ సరిహద్దున ఉన్న ఉమ్ ఖసర్ నౌకా స్థావరంలోని వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటుపై డ్రోన్ పడడడంతో మంటలు చెలరేగాయి. ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు అలముకున్నాయి. బాగ్దాద్ విమానాశ్రయం సమీపంలోని అమెరికా శిబిరంపై రెండు డ్రోన్లు పడ్డాయి. పారామిలిటరీ పాప్యులర్ మొబిలైజేషన్ ఫోర్సెస్‌కు చెందిన ప్రదేశాలపై అనేక దాడులు జరిగాయని తెలుస్తోంది. అటు ఇజ్రాయిల్‌పై కూడా క్షిపణులతో ఇరాన్ దాడులు చేసింది. దీంతో ప్రజలను అప్రమత్తం చేస్తూ సైరన్లు మోగించారు.

**ఆ దాడి గురించి మాకేమీ తెలియదు : అమెరికా సౌత్ పార్స్‌పై ఇక ఇజ్రాయిల్ దాడి చేయదు : ట్రంప్**

ఇరాన్‌కు చెందిన అత్యంత విలువైన సౌత్ పార్స్ గ్యాస్ క్షేత్రంపై ఇజ్రాయిల్ దాడులు చేయబోదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భరోసా ఇచ్చారు. 'అమాయకురాలైన ఖతార్‌పై దాడి చేయాలని ఇరాన్ తెలివితక్కువతనంతో నిర్ణయించుకుంటే తప్ప సౌల్ పార్స్ గ్యాస్ క్షేత్రంపై ఇజ్రాయిల్ దాడి చేయబోదు' అని ఆయన అన్నారు. ఇరాన్‌లోని సౌత్ పార్స్ ఆఫ్‌షోర్ ఎల్‌ఎన్‌జీ క్షేత్రంపై ఇజ్రాయిల్ జరిపిన దాడి, దానికి ప్రతిగా ఖతార్‌లోని అతి పెద్ద గ్యాస్ క్షేత్రం పైన, పర్షియన్ గల్ఫ్‌లోని ఇంధన స్థావరాల పైన ఇరాన్ చేస్తున్న దాడుల నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్య చేశారు. ఒకవేళ ఖతార్‌పై ఇరాన్ దాడి చేస్తే ఇజ్రాయిల్ సాయం కానీ, అనుమతి కానీ తీసుకోకుండా సౌత్ పార్స్ క్షేత్రాన్ని పేల్చివేస్తామని, ఇరాన్ గతంలో ఎన్నడూ చూడని విధంగా తమ బలాన్ని, శక్తిని ప్రదర్శిస్తామని హెచ్చరించారు. కాగా ఆగ్రహంతోనే ఇజ్రాయిల్ ఈ దాడి చేసి హింసాత్మకంగా ప్రవర్తించిందని, దాడి గురించి తమకేమీ తెలియదని అమెరికా కమాండర్–ఇన్–చీఫ్ చెప్పారు. అలా జరుగుతుందని ఖతార్‌కు కూడా తెలియదని అన్నారు. వాస్తవాన్ని తెలుసుకోకుండా ఖతార్ ఎల్‌ఎన్‌జీ గ్యాస్ క్షేత్రంలోని ఓ భాగంపై ఇరాన్ దాడి చేసిందని విమర్శించారు.

**సౌత్ పార్స్‌పై ఇజ్రాయిల్ దాడితో... భారత్‌కు గడ్డు కాలమే**

యుద్ధంలో ఇంధన ఆస్తులపై జరుగుతున్న దాడులు భారత్‌కు ఇబ్బంది కలిగిస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇరాన్, ఇజ్రాయిల్...ఈ రెండు దేశాలూ తొలిసారిగా శిలాజ ఇంధన ఉత్పత్తికి సంబంధించిన కేంద్రాలు, క్షేత్రాలపై దాడులు చేస్తున్నాయి. ఇరాన్ యుద్ధంలో ఇప్పుడు ఇంధనం ఓ ఆయుధంగా మారిపోయింది. ఈ నెల 17వ తేదీ వరకూ అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ ఇంధన ఉత్పత్తి కేంద్రాల వైపు చూడలేదు. ఖర్గ్ దీవిపై ట్రంప్ దాడి చేసినప్పటికీ కేవలం సైనిక స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నారు. కానీ బుధవారం సీను మారిపోయింది. ఖతార్‌తో ఇరాన్ పంచుకుంటున్న సౌత్ పార్స్ గ్యాస్ క్షేత్రంపై ఇజ్రాయిల్ దాడి చేయడం, దానికి ప్రతిగా సౌదీ అరేబియాలోని సమ్రెఫ్ రిఫైనరీ పైన, అలాగే ఖతార్, యూఏఈలలోని గ్యాస్ క్షేత్రాల పైన ఇరాన్ దాడులు చేయడంతో యుద్ధం ప్రమాదకరమైన మలుపు తిరిగింది.

# అందరూ బాగుండాలి : మాజీ సీఎం జగన్

❖ తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ జగన్
❖ శ్రీ పరాభవ నామ సంవత్సరంలో.. తెలుగు ప్రజలందరికీ మంచి జరగాలి
❖ వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు
❖ హాజరైన మాజీ సీఎం వైఎస్ జగన్, వైఎస్ భారతి దంపతులు
❖ సంప్రదాయ పంచెకట్టు, భుజాన కండువాతో జగన్ హాజరు
❖ వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన వేద పండితులు
❖ తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఉగాది వేడుకలో దేవుళ్ల చిత్రపటాలకు హారతి ఇచ్చిన వైఎస్ జగన్ దంపతులు



కేంద్ర కార్యాలయంలో ఘనంగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ముగిశాయి. ఉగాది వేడుకల్లో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, వైఎస్ భారతి దంపతులు పాల్గొన్నారు. సాంప్రదాయ పంచెకట్టు, భుజాన కండువాలో ఉగాది వేడుకలకు వైఎస్ జగన్ హాజరయ్యారు. ఉగాది వేడుకలు, పంచాంగ శ్రవణం కార్యక్రమానికి వచ్చిన వైఎస్ జగన్ దంపతులకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ దంపతులకు పార్టీ ముఖ్యనేతలు, నాయకులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు ఆహ్వానం పలికారు. ఉగాది వేడుకల కోసం పార్టీ కేంద్ర కార్యాలయంలో శాస్త్రోక్తంగా పూజ తర్వాత పిడపర్తి భాస్కర సుబ్రమణ్యశాస్త్రి పంచాంగ శ్రవణం వినిపించారు. పంచాంగ శ్రవణం అనంతరం వైఎస్ జగన్ దంపతులకు వేదపండితులు వేద ఆశీర్వచనం ఇచ్చి, తీర్థప్రసాదాలు అందించారు. పంచాంగ శ్రవణం అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరితో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.. ఇంకా రెండు తెలుగు రాష్ట్రాలలో ఉగాది పర్వదినాన్ని ఘనంగా జరుపుకుంటున్న అందరికీ వైఎస్ జగన్, హృదయపూర్వకంగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పంచాంగ శ్రవణం చేసిన పిడపర్తి భాస్కర సుబ్రమణ్యశాస్త్రితో పాటు, వేద పండితులను సన్మానించారు. ఉగాది వేడుకలు ముగిసిన అనంతరం వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉగాది వేడుకల్లో పాల్గొని, శ్రీ పరాభవ నామ సంవత్సరం మీ అందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు తీసుకురావాలని ఆ భగవంతుడిని కోరుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.'అని పేర్కొన్నారు.

# షిర్డీ సాయి ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోళ్లలో అక్రమాలపై పిల్

♦ జరిమానా విధిస్తామని హెచ్చరించిన హైకోర్టు
♦ షిర్డీ సాయి ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయని హైకోర్టులో పిల్ దాఖలు చేసిన విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు
♦ ట్రాన్స్‌ఫార్మర్ల ప్రమాణాలను నిపుణులతో పరిశీలన చేయిస్తామన్న తెలిపిన ధర్మాసనం




షిర్డీ సాయి సంస్థ సరఫరా చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాణాల ప్రకారం లేకపోతే జరిమానా విధిస్తామని ఏపీ హైకోర్టు హెచ్చరించింది. 2021 నుంచి ట్రాన్స్‌ఫార్మర్ల టెండర్ కేటాయింపు, సరఫరాలో అవకతవకలు జరిగాయని దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని కోరుతూ రిటైర్డ్ ఐపీఎస్? ఏబీ వెంకటేశ్వరరావు పిల్ దాఖలు చేశారు. దీనిపై స్పందించిన ధర్మాసనం కౌంటర్లు వేయాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. షిర్డీ సాయి సంస్థ సరఫరా చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు, పరికరాలు ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిపుణులతో పరిశీలన చేయిస్తామని ధర్మాసనం పేర్కొంది. ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే సంస్థకు జరిమానాలు విధిస్తామని తెలిపింది. పూర్తి వివరాలు సమర్పించేందుకు కొంత సమయం కావాలని ఏజీ కోరడంతో విచారణను కోర్టు వాయిదా వేసింది. అలానే దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి, ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ, ఏపీఎస్?పీడీసీఎస్? సీఎండీ, షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. తెలంగాణ కంటే రూ.55 వేలు అధికం: ఇతర సంస్థలు టెండర్‌లో అర్హత సాధించకుండా షిర్డీ సాయికి అనుగుణంగా నిబంధనలు పెట్టారని పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది వాదనలు వినిపించారు. తెలంగాణలో ఇదే ప్రమాణాలు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను రూ.85 వేలకు సరఫరా చేస్తున్నారని ఏపీలో మాత్రం లక్షా 39 వేల 999 రూపాయలకు సరఫరా చేస్తున్నారని వివరించారు. ఇది తెలంగాణ కంటే రూ.55 వేలు ఎక్కువ అని కోర్టుకు తెలిపారు. టెండర్‌లో 5 స్టార్ రేటింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు సరఫరా చేయాలని ఉంటే షిర్డీ సాయి 3 స్టార్ రేటింగ్ ఉన్నవి సరఫరా చేసిందని కోర్టు దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం తరఫున ఏజీ శ్రీనివాస్ వాదనలు వినిపించారు. షిర్డీ సాయి సంస్థ 2022 నుంచి ట్రాన్స్‌ఫార్మర్లు సరఫరా చేస్తోందని కాని ఇప్పుడు పిటిషనర్ అకస్మాత్తుగా పిల్ వేయడానికి కారణం ఏంటో చెప్పలేదని తెలిపారు. అంతే కాకుండా తన పిల్ విచారణకు వస్తుందంటూ ప్రచారం చేసుకున్నారని చెప్పారు. టెండర్ నిబంధనలకు అనుగుణంగా పరికరాలు సరఫరా చేయ లేదని పిటిషనర్ చెబుతున్నట్లుగా పూర్తి వివరాలు సమర్పించేందుకు సమయం ఇవ్వాలని కోరారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ పిటిషనర్ ఐపీఎస్ అధికారిగా 2024లో పదవీ విరమణ చేశారని ఈ క్రమంలో ప్రస్తుతం పిల్ దాఖలు చేసి ఉంటారని చెప్పింది. మంచి కారణం కోసమే పిల్ వేశారని ఎందుకు అనుకోకూడదని అంటూ విచారణను వాయిదా వేసింది.

# నేడే కొత్త పద్దు

మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన మండలిలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు, ఆశయాలను ప్రతిబింబించేలా ఈసారి బడ్జెట్‌కు రూపకల్పన చేసినట్లు ప్రభుత్వం వర్గాలు తెలిపాయి. ఈసారి బడ్జెట్ రూ.3.35 లక్షల కోట్లకు పైగానే ఉంటుందని సమాచారం. ప్రస్తుత ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూ.3,04,965 కోట్లు కాగా... దీనికి మరో 10 శాతం మేర పెంచి బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిసింది. ఈ బడ్జెట్‌ను ఆమోదించడానికి రాష్ట్ర క్యాబినెట్ శుక్రవారం ప్రత్యేకంగా సమావేశం కానుంది. అసెంబ్లీలోని కమిటీ హాల్‌లో ఉదయం 9.30 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశమవుతుంది. రేవతి నక్షత్రం, అభిజిత్ లగ్నం ముహూర్తాన మధ్యాహ్నం 12 గంటలకు ఉభయసభల్లో బడ్జెట్ ప్రసంగం ఒకేసారి ప్రారంభిస్తారు.

**కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం**

కొత్త బడ్జెట్‌లో ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ రంగాలకు పెద్ద పీట వేయనున్నట్లు తెలిసింది. జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించే అవకాశం ఉంది. ప్రస్తుతం పాఠశాల వరకే ఈ పథకం అమలవుతోంది. దీనిని కాలేజీ విద్యార్థులకు కూడా అమలు చేస్తామని ఇదివరకే ప్రభుత్వం ప్రకటించింది. పాఠశాలల్లో 'ముఖ్యమంత్రి బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్'ను కూడా ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించనున్నట్లు తెలిసింది. ఒకటో తరగతి నుంచి జూనియర్ కాలేజీ వరకు దీనిని అమలు చేయనున్నట్లు సమాచారం. ఈ పథకం కింద దాదాపు 21 లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారని భావిస్తున్నారు.

గిగ్ వర్కర్లకు ప్రభుత్వం కొత్త చట్టం తీసుకురానుంది. గిగ్ వర్కర్ల సంక్షేమానికి 'వెల్ఫేర్ ఫండ్'ను ప్రకటించనుందని సమాచారం. దేవాదాయ శాఖ పరిధిలోని వృద్ధ అర్చకులకు పెన్షన్లను కూడా బడ్జెట్‌లో ప్రతిపాదించనున్నట్లు తెలిసింది. పారా అథ్లెట్లకు ఇళ్ల స్థలాలు, ఇతర ప్రోత్సాహకాల కోసం నిధుల కేటాయింపు ఉంటుందని భావిస్తున్నారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద ప్రస్తుతం ఇస్తున్న రూ.1,00,116లతో పాటు తులం బంగారం ఇస్తామని 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. దీనిపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. కానీ... బంగారం ధర విపరీతంగా పెరిగిపోవటంతో.. తులం బంగారానికి బదులు కల్యాణ లక్ష్మి కింద ప్రస్తుతం ఇస్తున్న రూ.1,00,116లకుమరో రూ.50 వేలు కలిపి రూ.1,50,116 ఇవ్వాలని బడ్జెట్‌లో ప్రతిపాదించనున్నట్లు తెలిసింది.

**ఉద్యోగుల హెల్త్ స్కీమ్‌కు నిధులు..**

ఇటీవలే ప్రభుత్వం ఉద్యోగులకు ఆరోగ్య పథకాన్ని(ఈహెచ్‌ఎ?స) సర్కారు ప్రకటించింది. ఉద్యోగుల మూల వేతనాల నుంచి 1.5 శాతం చొప్పున ప్రతి నెలా మినహాయించి, ఈహెచ్‌ఎ?స కార్పస్ ఫండ్‌లో కలుపుతారు. ఇలా మొత్తం రూ.528 కోట్లు జమ కానున్నాయి. ఇంతే మొత్తం రూ.528 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద బడ్జెట్‌లో కేటాయించే అవకాశాలున్నాయి. రైతు భరోసా, రైతు బీమా, చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహ జ్యోతి, సన్నాలకు రూ.500 చొప్పున బోనస్, సబ్సిడీ బియ్యం వంటి పథకాలకు తగినన్ని నిధులు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# 'జెన్‌జీ' చేతిలోనే దేశ భవిష్యత్

♦ హక్కులతో పాటు విధుల గురించి యువత ఆలోచించాలి: పవన్ కల్యాణ్
♦ యువత దేశంపై బాధ్యతతో ఉండాలి
♦ జనసేనాని విత్ జెన్ జీ కార్యక్రమంలో పవన్ కల్యాణ్
♦ యువత ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలిచ్చిన పవన్



రాజకీయాలను బాధ్యతగా భావించినప్పుడే ప్రజలకు మంచి పాలన అందుతుందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జెన్‌జీ తరం ప్రతినిధులతో ఈ నెల 13న సమావేశమైన పవన్ యువతరం అడిగిన ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలిచ్చారు. పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవటం, డబ్బులు తీసుకుని ఓట్లేయటం, నాయకత్వం వంటి అంశాలపై యువతతో పవన్ ముచ్చటించారు. బాధ్యతాయుతంగా వ్యవహరించే జెన్‌జీతోనే మన దేశం సూపర్ పవర్ అవుతుందని, జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఉద్ఘాటించారు. హక్కుల గురించే కాదు విధుల గురించీ ఆలోచించాలని యువతకు సూచించారు. హైదరాబాద్ హైటెక్స్‌లో 'జనసేనాని విత్ జెన్‌జీ' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో యువతతో పవన్ కల్యాణ్ ముఖాముఖి నిర్వహించారు. వివిధ కళాశాలల విద్యార్థులు, పలు వృత్తుల్లో ఉన్న వారు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ప్రసంగాలకు పోకుండా యువత అడిగిన ప్రశ్నలకు పవన్ తనదైన శైలిలో సమాధానాలిచ్చారు. గెలవటం కోసమే చాలామంది హామీలు ఇస్తున్నారని, ఆ తర్వాత వాటిని అమలు చేయకపోతే శిక్షించేలా చట్టం చేయొచ్చా అని ఓ యువతి ప్రశ్నించింది. అది చట్టాలతో సాధ్యం కాదని, ఇచ్చిన మాట నిలబెట్టుకోకుంటే వారిని తదుపరి ఎన్నికల్లో ఓడించే అవకాశం ఉందని పవన్ బదులిచ్చారు. ఒక్కోసారి నిధుల కొరత వల్ల హామీలు అమలు చేయలేకపోవచ్చని తెలిపారు. సాధ్యాసాధ్యాలు చూసుకున్నాకే హామీలివ్వాలన్నారు. రాజకీయాల్లో అవినీతి పెరగటం, ఓట్లు వేసేందుకూ డబ్బులు తీసుకోవటం వంటి అంశాలపైనా పవన్‌కు యువతరం ప్రశ్నలు సంధించింది. నేను ఓటు ఎందుకు వేయాలి? అని ప్రజల్ని మానసికంగా సన్నద్ధం చేసినప్పుడే డబ్బుల ప్రభావం ఉండదని పవన్ స్పష్టం చేశారు. డబ్బులు తీసుకుని ఓటేసే దుస్సంప్రదాయానికి జెన్ జీ చరమ గీతం పాడుతుందని బలంగా నమ్ముతున్నట్లు పవన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## నెల్లటూరు కట్ట కింద ప్రాంతంలో పేద ప్రజలకు అన్నదానం పంపిణి..



నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలోని నెల్లటూరు కట్ట కింద గిరిజన కాలనీలో పేదలకు గురువారం కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య దాత షేక్ బాషా, బషీర దంపతులు మరియు వారి కుమార్తె షేక్ పర్వీన్ సంపూర్ణ, సహాయ, సహకారంతో రంజాన్ పండగ పురస్కరించుకొని సుమారు 50,కుటుంబాల గిరిజనులకు, నిరుపేదలకు వృద్ధులుకు,చిన్నపిల్లలకు వితంతువులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ:- తమ సంస్థ ద్వారా పేదలకు అన్నదానం చేయించిన షేక్ బాషా, బషీర దంపతులు మరియు వారి కుమార్తె షేక్ పర్వీన్ లకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా మా సంస్థ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలకు పూర్తి సహాయం సహకారాలు అందిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కటకం శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు అత్తి మంజరి గోపాల్,కన్వీనర్ పర్వతాల రమేష్,సభ్యులు. పేయ్యల రమణయ్య, కసుకుర్తి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు ...

## కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న "చలో జువ్వలదిన్నె యాత్ర



**కావలి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్** మత్స్యకారుల హక్కుల పరిరక్షణకు, వారికి న్యాయం జరిగేలా పోరాటం చేయడంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మత్స్యకారుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే సహించబోమని, వారి తరఫున బలంగా నిలబడే పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ ఇంచార్జ్ కాకాని గోవర్ధన్ రెడ్డి, వైయస్సార్ పార్టీ సెంట్రల్ సీఈసీ సభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డితో పాటు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. అందరూ భారీగా హాజరై "చలో జువ్వలదిన్నె" కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలని రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

## మంచినీటి చలివేంద్రంప్రారంభోత్సవకార్యక్రమం



**కావలి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్** అభ్యుదయ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ౹ా. ఖాదర్ బాష ఆధ్వర్యంలో కావలి తుమ్మల పెంట రోడ్ లోని మునిసిపల్ పాఠశాలదగ్గర,చల్లని మంచి నీటి చలివేంద్రమ్, స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ౹ాఖ. బాష గౌరవ అతిధిగా హాజరై, మొదటి చల్లటిమజ్జిగ తో ప్రారంభోత్సవం చేయడం జరిగింది. బాష ప్రసంగిస్తుఖాదర్ బాష, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమములు చేస్తున్నారని, ముఖ్యంగ పేద బడుగు బలహీన వర్గాలవారికి,పేద విద్యార్థులకువారి వంతు సహకారం అందిస్తున్నారని, గత 3 సం లనుండిచలివేంద్రం ఏర్పాటు చేస్తున్నారని వేసవిలో దూర ప్రాంతంల నుండి, వయోవృద్ధులు, విద్యార్థులు, పాదచారులు కావలి పట్టణం నకు వస్తుంటారని ఈ నేపథ్యంలో ఈసంవత్సరము కూడ చలివేంద్రం తన స్వంత నిధులు, మరియు దాతల సహకారంతో ఏర్పాటు చేసి, దాహర్తి తీరుస్తు మంచి సేవాకార్యక్రమం చేస్తున్నారని, మా స్వచ్ఛంద సంస్థలుహృదయ పూర్వక అభినందనలు తెలియ చేస్తున్నామని తెలిపారు. పై కార్యక్రమం లో మీకోసం సేవా సంస్థ రాయపాటి దిలీప్ కుమార్, విశ్రాంత ఉప తాసీల్దార్ మొఘల్ శిరాజ్ బేగ్, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్, దామ మధుసూదన్ రావు లోకసత్త వీ. మాలకొండారెడ్డి, టైమ్ టు హెల్ప్ ట్రస్ట్ నందిపాటి రమేష్, జాగోసంస్థ షేక్. జమీర్, దీ=.చారిటబుల్ ట్రస్ట్ షేక్ రఫీ అహమ్మద్,షేమీమ్ బాష మరియు 10వ వార్డ్ ముఖ్య నేతలు, ఎల్లంటి వెంకటేశ్వర్లువీ సుకుమార్, జయప్రకాశ్, ,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గంగమ్మ తల్లికి జలాభిషేకం..!

**- త్వరలోనే గంగా భవాని ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన**
**- అందరి సహకారంతో వచ్చే ఉగాది నాటికి పూర్తి**
**- కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి వెల్లడి**

**కావలి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్ :** కావలి పట్టణం లత హాల్ సెంటర్ లోని శ్రీ గంగా భవానీ అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవంలో భాగంగా అమ్మవారికి జరిగిన జాలాభిషేకం కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. పాతూరు శివాలయం నుండి గంగమ్మ గుడి వరకు మహిళలు 901 కలశపు బిందెలు చేపట్టి నిర్వహించిన ఈ జలాభిషేకం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జాలాభిషేకం నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా శివాలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే ఆ పరమేశ్వరుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగమ్మ తల్లికి జలాభిషేకం చేసిన మహిళా తల్లులందరికీ ఉగాది మరియు పరాభవనామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా గంగాదేవికి జలాభిషేకం ఇవ్వడం ఒక పవిత్రమైన సంప్రదాయమని అన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో కావలిలో కరువు కాటకాలు లేకుండా పాడిపంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షించారు. ఆ తల్లి దీవెనలతో అష్ట ఐశ్వర్యాలు వెల్లివిరిసేలా కావలి అభివృద్ధి చెందాలన్నారు. గంగమ్మ తల్లి ఉండే ఈ ప్రాంతం దేవతలకు నిలయంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. ఇప్పటికే పోలేరమ్మ గుడి, బ్రహ్మంగారి గుడి నిర్మాణాలు పూర్తయ్యాయని, గంగాదేవి ఆలయ నిర్మాణం కూడా చేపట్టాల్సిన అవసరం ఉ ఒదన్నారు. ఈ ఉగాది పర్వదినాన అందరూ కలిసి ఒక మంచి సంకల్పంతో గంగాదేవి గుడి నిర్మాణానికి పూనుకోవాలని పిలుపునిచ్చారు. నీరు లేకపోతే సృష్టికి మనుగడే లేదని, ఆ నీటికి ఆధారమైన గంగాదేవి ఆశీస్సులతోనే మన జీవితం కొనసాగుతుందన్నారు. అందువలన గంగాదేవి ఆలయ నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. త్వరలోనే గంగాదేవి ఆలయానికి శంకుస్థాపన చేసి, వచ్చే ఉగాది నాటికి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసేలా కృషి చేస్తామని, ఆలయ నిర్మాణంలో తాను కూడా భాగస్వామి అవుతానని నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తూ సనాతన ధర్మం, హిందూ సంప్రదాయాలను కాపాడుతున్న నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, టీడీపీ నాయకులు బీద గిరిధర్, దేవరాల సుబ్రహ్మణ్యం, ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు, మహిళలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







## ,నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న లోకేష్ కు కృతజ్ఞతలు - మాజీ ఎమ్మెల్యే దివి శివరాం



**కందుకూరు విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఐటి శాఖ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులు నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర సందర్భంగా నిరుద్యోగ యువతీ , యువకులకు ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పడమే కాకుండా వరుసగా రెండవ సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఉగాది పర్వదినం సందర్భంగా విడుదల చేయడం అంటే నిరుద్యోగుల పట్ల లోకేష్ బాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని కందుకూరు మాజీ ఎమ్మెల్యే , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం అన్నారు. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 16 వేలకు పైగా ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు , 5500 కానిస్టేబుల్ ఉద్యోగాలు , 900 పైగా గ్రూప్ 2 ఉద్యోగాలకు నియమాక పత్రాలు అందించడమే కాకుండా ప్రైవేట్ రంగంలో లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగుల మనసులను గెలుచుకున్న ఏకైక నాయకుడు లోకేష్ బాబు అని శివరాం ప్రశంసల వర్షం కురిపించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి సంవత్సరం జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని మాయమాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని "మాట తప్పడం - మడమ తిప్పడం" జగన్మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్యేనని శివరాం ధ్వజమెత్తారు. లోకేష్ బాబు నిరుద్యోగులకు అండగా నిలుస్తూ 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వ , ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంటే చూస్తూ ఓర్వలేని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్టుల్లో కేసులు వేస్తూ నిరుద్యోగుల పట్ల కక్ష తీర్చుకుంటూ వారి జీవితాలతో చెలగాట మాడటంపై శివరాం మండిపడ్డారు. తాతకు తగిన మనవడిగా , తండ్రికి తగ్గ తనయుడిగా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో లోకేష్ బాబుకు సాటి ఎవరూ రారని దానిని అధిగమించాలంటే లోకేష్ బాబుకే సాధ్యమని శివరాం తన అభిప్రాయాన్ని మీడియా ముఖంగా వెల్లిబుచ్చారు. ఉగాది పర్వదినం సందర్భంగా లోకేష్ బాబు నిరుద్యోగులకు శుభవార్త చెబుతూ 10వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంపై నిరుద్యోగులు ఆనందాన్ని వెల్లుబుచ్చుతున్నారని , ఇటువంటి ఉద్యోగ అవకాశాలు భవిష్యత్తులో మరెన్నో కల్పించి భావితరాలకు ఆదర్శ నాయకుడిగా లోకేష్ బాబు నిలుస్తాడనే విశ్వాసం బలంగా ఉ ఒదని శివరాం కొనియాడారు.

## చట్టం ఒకరికి చుట్టం కాదు

ఒక భారతీయ పౌరుడిగా
మీ దేశం, రాష్ట్రం, నగరంలోని
చట్టాలు మీకిచ్చిన హక్కులు
అందరూ తెలుసుకోవాలి
మనదేశ రాజ్యాంగం
పౌరులకున్న ప్రాథమిక
హక్కుల గురించి తెలుసుకోవాలి
ప్రవర్తన, నైతిక విషయాలలో
ఈనాడు కొన్ని చట్టాలున్నాయి
ఒక సమాజంలో అంగీకారయోగ్యమైన
కొన్ని పద్ధతులు ఇతర సమాజాలలో
అసభ్యకరమైనవిగా పరిగణించవచ్చు

చారిత్రకమైన కట్టడాలు
పురాతనమైన కట్టడాలు
అపురూపమైన కళాఖండాలు
ప్రకృతిలోని వన్య ప్రాణులు
అంతరించిపోతున్న జంతువులు
పక్షులు వంటి జీవాలు
దట్టమైన అటవీ సంపదను
రక్షించడానికి చట్టాలున్నాయి.

ప్రతీ పౌరుడు ఈనాడు
ఆధునిక సమాజంలో ముందు
తమ బాధ్యత ఏమిటో తెలుసుకోవాలి
మంచి నడవడిక
ఒక పౌరుడిగా నిర్వర్తించవలసిన
విధులు, నిస్వార్ధత, బాధ్యత
వంటి జ్ఞాన సంపన్నమైన
బాధ్యతాయుతమైనటువంటి
పౌరసత్వానికి పునాదులు వేయాలి
ప్రపంచ సౌభాగ్యానికి మీకు
వీలైనంత లబ్ది ఇవ్వండి
ఈ వసుధైక కుటుంబంలో
మీరు ఒక పౌరుడిగా భావించి
నడుచుకునే ప్రయత్నం చేయండి.



**రచన : కె.మురళీమోహన్ రాజు**
**నెల్లూరు.**
**చరవాణి : 9866179385**

# ఘనంగా గంగమ్మ తల్లికి జలాభిషేకం

**- త్వరలోనే గంగా భవాని ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన**
**- కావలి పట్టణం లత హాల్ సెంటర్ లోని శ్రీ గంగా భవానీ**

**నెల్లూరు విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్**

అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవంలో భాగంగా అమ్మవారికి జరిగిన జాలాభిషేకం కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. పాతూరు శివాలయం నుండి గంగమ్మ గుడి వరకు మహిళలు 901 కలశపు బిందెలు చేపట్టి నిర్వహించిన ఈ జలాభిషేకం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జాలాభిషేకం నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా శివాలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే ఆ పరమేశ్వరుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగమ్మ తల్లికి జలాభిషేకం చేసిన మహిళా తల్లులందరికీ ఉగాది మరియు పరాభవనామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా గంగాదేవికి జలాభిషేకం ఇవ్వడం ఒక పవిత్రమైన సంప్రదాయమని అన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో కావలిలో కరువు కాటకాలు లేకుండా పాడిపంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షించారు. ఆ తల్లి దీవెనలతో అష్ట ఐశ్వర్యాలు వెల్లివిరిసేలా కావలి అభివృద్ధి చెందాలన్నారు. గంగమ్మ తల్లి ఉండే ఈ ప్రాంతం దేవతలకు నిలయంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. ఇప్పటికే పోలేరమ్మ గుడి, బ్రహ్మంగారి గుడి నిర్మాణాలు పూర్తయ్యాయని, గంగాదేవి ఆలయ నిర్మాణం కూడా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఉగాది పర్వదినాన అందరూ కలిసి ఒక



మంచి సంకల్పంతో గంగాదేవి గుడి నిర్మాణానికి పూనుకోవాలని పిలుపునిచ్చారు. నీరు లేకపోతే సృష్టికి మనుగడే లేదని, ఆ నీటికి ఆధారమైన గంగాదేవి ఆశీస్సులతోనే మన జీవితం కొనసాగుతుందన్నారు. అందువలన గంగాదేవి ఆలయ నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. త్వరలోనే గంగాదేవి ఆలయానికి శంకుస్థాపన చేసి, వచ్చే ఉగాది నాటికి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసేలా కృషి చేస్తామని, ఆలయ నిర్మాణంలో తాను కూడా భాగస్వామి అవుతానని నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తూ సనాతన ధర్మం, హిందూ సంప్రదాయాలను కాపాడుతున్న నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, టీడీపీ నాయకులు బీద గిరిధర్, దేవరాల సుబ్రహ్మణ్యం, ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు, మహిళలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**కావలి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్** పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా వైఎస్ఆర్సిపి కావలి నియోజకవర్గ ఇన్ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి వైఎస్ఆర్సిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కావలి నియోజవర్గ ప్రజలు సుఖ సంతోషంతో ఉండాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతాప్ కుమార్ రెడ్డి గృహ నందు భారీ స్థాయిలో కార్యకర్త నాయకులు చేరుకోవడంతో ఆ ప్రాంతం పండగ వాతావరణం.

Printed by : KomalaguntaNageswararao, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Bulidings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Owned by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Printed at : Deepakroshan Graphics, Digital & Multicolour Printers, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Buildings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published at : D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Editor : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.